
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ
సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 03-03-2026 సంపుటి : 1 సంచిక : 170 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar


## భారత్ ఎల్లప్పుడూ శాంతినే కోరుకుంటోంది

● భారత్- కెనడా దేశ ప్రధానుల సంయుక్త ప్రకటనలో మోడీ ● యురేనియం సరఫరా సహా పలు కీలక రంగాల్లో చరిత్రాత్మక ఒప్పందాలు ● అంతర్జాతీయ సౌరశక్తి కూటమిలో చేరాలని కెనడా నిర్ణయం ● కెనడా నిర్ణయాన్ని స్వాగతించిన భారత ప్రధాని ● ఉగ్రవాదం పీచమణిచేలా రక్షణ రంగం, సముద్ర తీర భద్రతలో పరస్పర సహకారం పెంచుకోవాలని నిర్ణయం ● ఏఐ, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, ఆవిష్కరణల్లో విశ్వవిద్యాలయాల మధ్య కొత్త భాగస్వామ్యం

భారత్, కెనడా మధ్య సంబంధాల్లో కొత్త అధ్యాయం మొదలైంది. ఇరు దేశాల మధ్య యురేనియం సరఫరా సహా పలు కీలక రంగాల్లో చరిత్రాత్మక ఒప్పందాలు కుదిరాయి. కెనడా ప్రధాని మార్క్ కార్నీతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అనంతరం రెండు దేశాలు ఉమ్మడి ప్రకటన విడుదల చేశాయి. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీ రంగంలో భారత్‌కు దీర్ఘకాలికంగా యురేనియం సరఫరా చేసేందుకు కెనడా అంగీకరించింది. స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, అడ్వాన్స్‌డ్ రియాక్టర్ల తయారీలోనూ ఇరు దేశాలు కలిసి పనిచేయాలని నిర్ణయించాయి.



## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



● అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలతో స్టాక్ మార్కెట్లలో భారీ పతనం ● ఒక్కరోజే 1048 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్ ● 25 శాతం మేర పెరిగిన వొలటాలిటీ ఇండెక్స్ ● భారీగా నష్టపోయిన ఆటో, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాలు

## ఇంద్రకీలాద్రి అభివృద్ధికి ప్రణాళికలు



ఏపీఐటీసీఓ బృందం పరిశీలన


● ఆలయ ఆధ్యాత్మికత కాపాడుతూ ఆధునిక సౌకర్యాల కల్పన ● ఎంపీ కేశినేని శివనాథ్ కీలక పాత్ర

ఇంద్రకీలాద్రిపై మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ఏపీఐటీసీ నిపుణుల బృందం సోమవారం రంగంలోకి దిగింది.



## ప్రజా సంతృప్తి 90% లక్ష్యం

● ప్రజల్లో ప్రభుత్వ పనితీరుపై 80,90 శాతం సంతృప్తి ఉండాలి ● ఆర్టీసీ బస్టాండ్ల మౌలిక వసతులపై సీఎం సీరియస్ ● దీపం పథకం గ్యాస్ డెలివరీకి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు ● పాజిటివ్ పర్సెప్షన్ పెంచండి,అవినీతి సహించం ● రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతికి తావులేని అధికారులకే బాధ్యతలు ● ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం




## గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వేలాది మంది భారతీయులు


● వారి భద్రతపై ఆందోళనలు, తీసుకొచ్చేందుకు కేంద్రం కసరత్తులు ● గల్ఫ్ దేశాల్లో నిలిచిపోయిన విమాన సర్వీసులతో ఎన్నారైల ఇబ్బందులు

## తెలుగు రాష్ట్రాలపై భానుడి ప్రతాపం

● ఈసారి ఎండలు మామూలుగా ఉండవు! ● తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతాయన్న ఐఎండీ ● సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పుల ప్రభావం ● ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 45 డిగ్రీలు దాటే అవకాశం



## గల్ఫ్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకొచ్చేందుకు చర్యలు: ఏపీ మంత్రి శ్రీనివాస్



ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగువారిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టామని ఏపీ ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆయా దేశాల్లో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల కారణంగా విమానాశ్రయాల్లో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంశంపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీ ఎన్ఆర్టీఎస్) కో ఆర్డినేటర్ల ద్వారా తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. స్థానికంగా ఉన్న ఇండియన్ ఎంబసీ సేవలను, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామి




రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం, పైడిపాడు గ్రామంలో నిర్వహించిన మీభూమి - మీహక్కు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మారిటైమ్ బోర్డు చైర్మెన్ శ్రీ దామచర్ల సత్యనారాయణతో కలిసి లబ్ధిదారులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ రాజ ముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు.


## సమర్ధ పాలనకు అన్ని శాఖల్లోనూ ఏఐ వినియోగం

● డ్రోన్, సీసీ టీవీ, శాటిలైట్ డేటా సమీకృతం చేసే మెకానిజం ● వేసవి దృష్ట్యా ఆర్టీసీ బస్టేషన్లలో తాగునీటిపై శ్రద్ధ పెట్టండి ● ఆర్టీజీఎస్, పబ్లిక్ పర్సెప్షన్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు

అన్ని ప్రభుత్వ శాఖల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియో గించుకోవడం ద్వారా పాలనలో సమర్ధత మరింత పెంచుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూ చించారు. ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌పై క్యాంపు కార్యాలయంలో అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... వివిధ అంశాలపై చర్చించారు.



## నేడు తిరుమల ఆలయం మూసివేత



● ఆర్జితసేవలు, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు ● తిరుమల తిరుపతి ఆలయాలు తాత్కాలిక మూసివేత ● గ్రహణ వేళ 10 గంటల విరామం ● భక్తులకు టీటీడీ కీలక సూచనలు

## అమెరికాతో చర్చలు జరిపే ప్రసక్తే లేదు



● ఎక్స్‌లో పోస్టులో వెల్లడించిన ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి అలీ లరిజానీ ● అమెరికా సైనికులను లక్ష్యంగా చెలరేగుతున్న ఇరాన్ సమర్థిత మిలిటెంట్ గ్రూపులు ● యుద్ధంలో అమెరికాతో కలసి నడుస్తామన్న గల్ఫ్, ఐరోపా దేశాలు

## గల్ఫ్‌లో చిక్కుకున్న తెలుగువారికి అండగా ప్రభుత్వం

● ఇజ్రాయిల్-ఇరాన్ యుద్ధ వాతావరణం నేపథ్యంలో అప్రమత్తం ● ఏపీ ఎన్నార్టీఎస్ 24/7 హెల్ప్‌లైన్ ఏర్పాటు ● కోఆర్డినేటర్ల ద్వారా తాత్కాలిక వసతి, భద్రత చర్యలు ● రాష్ట్ర ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ఇజ్రాయిల్-ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల ప్రభావంతో గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగువారిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకురావడానికి చర్యలు ప్రారంభించినట్లు ఏపీ రాష్ట్ర ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు.



## రాజధాని పనుల్లో జాప్యం సహించం

● కాంట్రాక్టర్లపై మంత్రి నారాయణ ఫైర్ ● పని చేయలేకపోతే తప్పుకోండి అంటూ హెచ్చరిక ● 4,026 గృహాల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశం ● మూడేళ్లలో పరిపాలన భవనాల పూర్తి లక్ష్యం

అమరావతి అమరావతి రాజధాని నిర్మాణ పనుల్లో ఆలస్యం జరుగుతుండటం పై పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన ఆయన నేలపాడులో నిర్మిస్తున్న గెజిటెడ్ అధికారుల క్వార్టర్స్, గ్రూపు-డి ఉద్యోగుల నివాస గృహాలతో పాటు ఇతర నిర్మాణాలను పరిశీలించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు అందుకు తగ్గట్టుగా పని చేయాలని కాంట్రాక్టు సంస్థలకు స్పష్టం చేశారు.



# 10 నిమిషాలకు 50 వసూలు చేసే ఆసక్తి... శుభ్రతపై ఎందుకు నిర్లక్ష్యం?

**ప్రజలకు చేరువ**
శ్రీకాళహస్తి మున్సిపల్ పార్కులో చిన్నపిల్లల కోసం ఏర్పాటు చేసిన బోట్ షికార్ ప్రస్తుతం దోమల పెంపకానికి అనువైన వేదికగా మారిందేమోనని తల్లిదండ్రులు వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే శ్రీకాళహస్తి పట్టణంలోని కుటుంబాలు పిల్లలతో కలిసి కొద్ది గంటలు ప్రశాంతంగా గడపాలని, ఆహ్లాదకర వాతావరణంలో ఆటవిడుపు కోసం పట్టణంలోని ఎన్టీఆర్ మున్సిపల్ పార్కును సందర్శిస్తుంటారు. అయితే, అక్కడి బోట్ షికార్ ప్రాంతంలో నీళ్లు బురదగా మారి నిల్వ ఉండటం చూసి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు . నిల్వ నీరు శుభ్రపరచకపోవడంతో



దోమల ఉత్పత్తికి ఇది అనుకూల వాతావరణంగా మారే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు చెబుతున్నారు. బోటింగ్‌కు వెళ్లిన చిన్నారులు సరదాగా తిరిగి రావాల్సింది పోయి, దోమల కాటుకు గురై జ్వరం, వైరల్ ఇన్ఫెక్షన్లకు గురైతే బాధ్యత ఎవరిది? అని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రతి ఆదివారం పెద్ద సంఖ్యలో పిల్లలు ఆటవిడుపు కోసం పార్కుకు వస్తుంటారు. అలాంటి రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు."10 నిమిషాలకు 50 రూపాయలు వసూలు చేస్తున్నప్పుడు, కనీసం వారానికి ఒకసారి అయినా నీటిని శుభ్రపరచే బాధ్యత తీసుకోవాలి కదా?" అని తల్లిదండ్రులు నిలదీస్తున్నారు. అలాగే, వారానికి ఒకసారి లేదా కనీసం ఆదివారాల్లో దోమల నివారణ కోసం మందు పిచికారీ చేయాలని కోరుతున్నారు. పిల్లల ఆనందం కోసం ఏర్పాటు చేసిన బోట్ షికార్, పిల్లల ఆరోగ్యానికి ముప్పుగా మారకూడదని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తమవుతోంది. సంబంధిత మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, బురద నీటిని తొలగించి, పార్క్ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అర్జీదారులకు శాశ్వత పరిష్కారం చూపాలి

**– పిజిఆర్ఎస్ లో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

**ప్రజలకు చేరువ**
జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర్, కెఆర్ సీసీ డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి యం.ముక్కంటిలు ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు దగ్గర నుండి అర్జీలను స్వీకరించి, నిర్ణీత సమయంలోగా సమస్యలను పరిష్కారం చేస్తామని వారికి భరోసానిచ్చి, వేసవి దృష్ట్యా త్వరితగతిన ప్రజలను తిరిగి ఇంటికి పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో అందిన అర్జీలు నిర్ణీత సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అర్జీలు నాణ్యతతో అర్జీదారులు సంతృప్తిని చెందే విధంగా శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా




పరిశీలించాలని, అవసరాన్ని బట్టి క్షేత్రస్థాయిలో వెళ్ళి పరిశీలించి పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కరించాలని, ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించాలి

**ప్రజలకు చేరువ**
ఏలూరు జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని డీపీఎం బి. వెంకటేశ్ చెప్పారు. ఏలూరులో జిల్లా వ్యవసాయ కార్యాలయంలో 150 మంది రైతులు, కేడర్లతో డీబ్రీఫింగ్ సమావేశం నిర్వహించారు.ఏలూరు జిల్లా వ్యవసాయ కార్యాలయంలోని ఐఏడిపి హాల్ లో సోమవారం 150 మంది రైతులు, కేడర్లతో డీబ్రీఫింగ్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో డీపీఎం బి. వెంకటేశ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కు ప్రకృతి వ్యవసాయం ఎంతో అవసరమన్నారు. బయో రిసోర్స్ సెంటర్ యజమానులు సమర్థవంతంగా పనిచేయాలని




సూచించారు. కషాయాలు, జీవ ఉత్ప్రేరకాలు మరియు వాటి విధి విధానాల గురించి రైతులకు స్పష్టమైన అవగాహన కల్పిస్తే రసాయన మందుల వినియోగం క్రమంగా తగ్గుతుందని తెలిపారు. బీఆర్సీ దుకాణాలను బలోపేతం చేసి ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకోవాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మట్టినమూనాల సేకరణ బాధ్యతాయుతంగా చేసి, వాటిని త్వరితగతిన పరీక్షా ప్రయోగశాలలకు పంపించాలని సూచించారు. నవధాన్యాలు వాటి ఉపయోగాలు, అమలు విధానాలపై అవగాహన కల్పించడంతో పాటు, యుఆర్ విఐ యాప్ లో ప్రకృతి వ్యవసాయ రైతుల డేటా ఎంట్రీని సరిగ్గా నమోదు చేయాలని ఆదేశించారు. కేడర్ల ఫీల్డ్ వెరిఫికేషన్ చెకింగ్ లు నిర్వహించబడతాయని తెలిపారు.ప్రకృతి వ్యవసాయం గురించి ఇతర రైతులకు స్పష్టంగా వివరించి, దాని లాభాలు మరియు ఆదాయ అవకాశాలను తెలియజేసి వారిని ప్రకృతి వ్యవసాయ రైతులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీపీఎంయూ సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్ కు ఎమ్మెల్యే దరఖాస్తు

**– ఉపాధిహామీ ద్వారా రోడ్లు మంజూరు కోరిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**

**ప్రజలకు చేరువ**
ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ దెందులూరు నియోజకవర్గంలో ఉపాధి హామీ పథకం ద్వారా 29 కోట్ల రూపాయలతో 110 సిసి, బిటి రోడ్ల నిర్మాణ పనులు మాంజూరు చేయవలసిందిగా కోరుతూ లేఖను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గం లో పలు రోడ్లు అద్వాన పరిస్థితిలో ఉన్నాయని, ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, వాటిని అత్యవసరంగా నిర్మించవలసి ఉందని కలెక్టర్ ని కోరారు. దెందులూరు మండలంలో 5.96 కోట్ల రూపాయలతో 27 సిసి రోడ్లు, దెందులూరు నియోజకవర్గం పరిధిలోని ఏలూరు రూరల్ మండలంలో 3.09 కోట్ల రూపాయలతో 11 రోడ్లు, పెదపాడు మండలంలో 4.69 కోట్ల రూపాయలతో 14 రోడ్లు, పెదవేగి మండలంలో 15.27 కోట్ల రూపాయలతో 58 రోడ్లు చేపట్టాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రతిపాదించిన పనులను పరిశీలించి నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకోవాలని



డ్వామా పీడీ సుబ్బారావుని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.
2

# చంద్రగ్రహణం: భారత్‌లో ఎప్పుడు, ఎంతసేపు కనిపిస్తుంది..?




**ప్రజలకు చేరువ**
మంగళవారం మధ్యాహ్నం 3.20 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6.48 గంటలకు చంద్రగ్రహణం వీడుతుంది.భారత్‌లో సాయంత్రం 6.20 నుంచి సుమారు 27 నిమిషాలు కనిపిస్తుంది. అండమాన్, ఈశాన్య రాష్ట్రాల్లో మినహా దేశమంతా సంపూర్ణ గ్రహణం వీక్షించవచ్చని,తదుపరి సంపూర్ణ చంద్రగ్రహణం 2028 డిసెంబరు 31న చూడొచ్చని పండితులు చెబుతున్నారు.

# పోలీస్ కుటుంబాలకు కారుణ్య పథకం



**ప్రజలకు చేరువ**
పోలీస్ సిబ్బంది సంక్షేమ కార్యక్రమంలో భాగంగా విధుల్లో మృతిచెందిన హెడ్ కానిస్టేబుల్ జి రాంబాబు భార్య టి. విజయ లక్ష్మీకి అడిషనల్ కార్పస్ ఫండ్ కింద రూ.లక్షల చెక్కు ను సోమవారం జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ అందజేశారు.ఏలూరు జిల్లా తణుకు లో పనిచేసిన మహిళా హోం గార్డ్ అనారోగ్య కారణాల వలన మరణించడంతో ఆమె కుమార్తెకు ఎన్. శైలజకు ఉద్యోగ నియమక పత్రాలను ఎస్పీ అందచేశారు.పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకు, వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ప్రభుత్వపరంగా అందవలసిన రాయితీలు సకాలంలో అందేలా, వారి యొక్క కుటుంబ సభ్యులలో ఒక్కరికి కారుణ్య నియమానికి ఎస్పీ తన వంతు కృషి చేస్తానని అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ ప్రధాన కార్యాలయం సూపరింటెండెంట్ నాగేశ్వర రావు,పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# మహిళా దినోత్సవ వారోత్సవాల ర్యాలీ

**– మహిళా పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో మానవహారం**




**ప్రజలకు చేరువ**
ఈ నెల 8వ తేదీన జరగనున్న ప్రపంచ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని ఏలూరులో భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. మహిళల రక్షణ కొరకై ఉన్న చట్టాలు అవగాహన కల్పించేలా మహిళా పోలీస్ స్టేషన్ అధికారుల ఆధ్వర్యంలో మహిళలు, బాలికలతో ర్యాలీ నిర్వహించారు. నగరంలో ర్యాలీగా వెళ్లి, ఫైర్ స్టేషన్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. మహిళా సాధికారతతోనే నవ సమాజ నిర్మాణం సాధ్యమని, మార్చి ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా మార్చి 1 నుండి 8వ తేదీ వరకు మహిళా వారోత్సవాలను చేస్తున్నట్లు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ రవిచంద్ర తెలిపారు. పని ప్రదేశాల్లో మగ వారితో సమానంగా వేతనాలు పొందడం,గౌరవ ప్రదమైన వాతావరణంలో పనిచేయడం మహిళల హక్కు అని, ఈ దిశగా చైతన్యం తీసుకురావడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్ తెలిపారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ అనేక చట్టాలను, శక్తి యాప్ లను అందు బాటులోకి తెచ్చాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రైతులకు ఊరట...







**- ప్రభుత్వ కనీస మద్దతు ధరపై శనగలు కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల**

**- రైతు చెమటకు న్యాయం మద్దతు ధరకు హామీ!**

**గిద్దలూరు : ప్రజలకు చేరువ**

గిద్దలూరు మార్కెట్ యార్డ్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలో, ఎపి మార్క్ ఫెడ్ మరియు నా ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు ధరపై శనగలు, కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శనగలు కొనుగోలు కేంద్రన్నీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినారు. రైతులకు న్యాయమైన ధరలు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు రైతుల శ్రమకు గౌరవం ఇవ్వడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా శనగలు ఒక క్వింటా - 5875 రూపాయలు గా నిర్ణయించి ఒకరోజుకి 40 క్వింటాలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ధాన్యం సేకరణ చేసిన 15 రోజుల కే ప్రభుత్వం మద్దతు ధర ను వారి ఖాతాలో జేమచేయడం జరుగుతుంది అని ప్రాంతీయ రైతులకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. (రైతుల ఆర్థిక స్థిరత్వానికి బలమైన అడుగు వేసిన ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు. కార్యక్రమంలో ఎ పి ఓ మహాలక్ష్మి ,మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ ముత్తుముల సంజీవ్ రెడ్డి, దుత్తా బాల ఈశ్వరయ్య , ముచుగుంట్ల రామ సుబ్బయ్య , మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, రాచర్ల మాజీ జెడ్ పి టీ సి కుప్పా రంగసాయి, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, కొమరోలు మండల పార్టీ అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లు మరియు గిద్దలూరు , కొమరోలు, రాచర్ల మండల రైతులు,నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు తదితరులు ప్రారంభోత్సవం లో పాల్గొన్నారు.

# శీలంవారిపల్లిలో తిరునాళ్ళ కు క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాట్లు ప్రారంభం



**చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ**

మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో శ్రీరామనవమి, అంకాలమ్మ-పోలేరమ్మ దేవతల తిరునాళ్ల సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ను ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించాలని టోర్నమెంట్ కమిటీ సభ్యులు నిర్ణయించారు. గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్సీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావును మరియు పలువురు స్పాన్సర్లను సంప్రదించి వారి సహాయ సహకారాలతో టోర్నమెంట్ నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. స్థానిక ప్రజలతో పాటు దాతల సహకారంతో పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ కృషి చేస్తోందని వెల్లడించారు. కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి సహకారంతో క్రికెట్ మైదానాన్ని శుభ్రపరిచే పనులను సోమవారం ప్రారంభించారు. మాజీ ఎంపిటిసి లు మునగల వెంకటనారాయణ రెడ్డి, యం కాశిరెడ్డి,బుజ్జి గ్రామ యువకులు, కమిటీ సభ్యులతో కలిసి మైదానం పరిసరాలను శుభ్రం చేసే పనులను పరిశీలించారు ఆటగాళ్లకు అనుకూల వాతావరణం కల్పించేందుకు ముందడుగు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న తిరునాళ్ల సందర్భంగా యువత క్రీడల పట్ల ఆసక్తి కనబరచడం అభినందనీ యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్సీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు మరియు గ్రామస్తులు క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు క్రీడల ద్వారా యువతలో దాటి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు మంచి వేదికగా ఇస్తాయని పేర్కొన్నారు క్రీడల ద్వారా శారీరిక దృఢత్వం మాత్రమే కాకుండా క్రమశిక్షణ జట్టు భావన నాయకత్వ లక్షణాలు కూడా పెంపొందుతాయని తెలిపారు దాతల సహకారంతో నిర్వహించిన టోర్నమెంటును అందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి, మాజీ ఎంపిటిసి లు మునగల వెంకటనారాయణ రెడ్డి, యం కాశిరెడ్డి, క్రికెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రాచర్ల మండలంలో వైసీపీ నుండి టిడిపిలోకి భారీ చేరికలు






**- శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో 25 కుటుంబాల చేరిక**

**రాచర్ల: : ప్రజలకు చేరువ**

రాచర్ల మండలం జెన్నివారి పుల్లల చెరువు గ్రామంలో రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న అభివృద్ధి, పేదలకు అందించే పథకాలకు నియోజకవర్గం లో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గ్రామాలకు చేస్తున్న అభివృద్ధి ని తెలుసుకొని గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకల తిరుపాల్, రంగస్వామి గుండం దేవస్థానం చైర్మన్ సిద్ధం నరసింహులు, ఆది నారాయణ గారి ఆధ్వర్యంలో సర్పంచ్ షేక్ ఖాసింబి మరియు పలువురు వార్డు సభ్యులు కలిసి మొత్తం 25 కుటుంబాలు "గా= కాంగ్రెస్ పార్టీ ను వీడి తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి చేతుల మీదుగా వారికి పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీ లోకి ఆహ్వానించారు. శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, గ్రామాభివృద్ధే లక్ష్యంగా టిడిపి పనిచేస్తుందని, పార్టీని బలోపేతం చేయడంలో కొత్తగా చేరిన కుటుంబాలు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల విశ్వాసంతో టిడిపిలో చేరినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో గ్రామంలో పార్టీ మరింత బలపడుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ చేరికలతో రాచర్ల మండలంలో టిడిపి బలం మరింత పెరిగిందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కటిక యోగానంద్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ గోపిరెడ్డి జీవన్ రెడ్డి,1 వ వార్డు మెంబర్ షేక్ షర్మిల,3వ వార్డు మెంబర్ కర్ణసాని పూర్ణ , 4 వ వార్డు మెంబర్ బోయిల్లా రమాదేవి, షేక్ మౌలాలి, షేక్ ఖాజా మొహిద్దిన్, బిచ్చపోగు బాలరాజు, శ్రీకాంత్,దేవరాజు గట్టు రామక్రిష్ణ, బొర్రా చంటి, +. లక్ష్మయ్య, జి రామయ్య డి జాను పి మరియన్న కే బాలస్వామి బి.తామస్,జి .సభాస్తిన్ ,వై .ఆరోగ్య స్వామీ, సంకుల రంగస్వామి ,చెంచు. సవరం శ్రీను ,పి .అనంతరాజు, ఎం. ప్రసాద్ ,జి .రాములు ,పి .రాజశేఖర్, ఈ. భాస్కర్ తదితరులు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరినారు.

# జనసేన సభ్యత్వ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి

**- గూడంశెట్టి రవికుమార్ పిలుపు**



**చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ**

మండలంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండల జనసేన పార్టీ నాయకులు గూడంశెట్టి రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఉన్నారు గ్రామ పంచాయతీలకు గతంలో ఎన్నడూ లేని విధంగా అధిక శాతం నిధులను కేటాయిస్తూ పాలనలో నూతన శకానికి శ్రీకారం చుట్టిందని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పారదర్శక పాలన కొనసాగుతోందని ఆయన తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, గ్రామాల పురోగతికి ప్రతి ఒక్కరూ జనసేన పార్టీకి మద్దతుగా నిలవాలని సూచించారు. జనసైనికులు, అభిమానులు, కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ సౌకర్యం ను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కల్పించారని మండలంలోని పార్టీ కార్యకర్తలు కొత్తగా క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకోవడంతో పాటు పాత సభ్యులు తమ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలని సూచించారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలని, అధిష్టానం ఆదేశించిన స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# శ్రీ నెమలిగుండ్ల రంగస్వామి బ్రహ్మోత్సవం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం





**- భక్తుల భద్రత, సౌకర్యాలపై అధికారులకు దిశానిర్దేశం చేసిన శాసనసభ్యులు**

**రాచర్ల: : ప్రజలకు చేరువ**

శ్రీ నెమలిగుండ్ల రంగస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో దేవాలయ ప్రాంగణంలో అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీసు, రెవెన్యూ, విద్యుత్, ఆర్డబ్ల్యుఎస్ (తాగునీరు), వైద్య మరియు అగ్నిమాపక శాఖల మధ్య సమన్వయంతో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తుల రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక వైద్య శిబిరాల ఏర్పాటు, సముచిత లైటింగ్ సౌకర్యాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, 24 గంటల పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏప్రిల్ 2, 3, 4, 5 తేదీలలో నిర్వహించబడనున్న బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు మరియు అధికారులు సమన్వయంతో పని చేయాలని శాసనసభ్యులు పిలుపునిచ్చారు.

# చంద్రగ్రహణం నేపథ్యంలో నారాయణస్వామి దేవస్థానం మూసివేత

**చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ**



జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం ఉదయం 9 గంటల నుండి ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేయనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు మరియు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రహణ కాలంలో ఆగమ శాస్త్రాల ప్రకారం ఆలయ ద్వారాలు మూసివేయడం సంప్రదాయమని వారు పేర్కొన్నారు. గ్రహణం ముగిసిన అనంతరం సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించి, బుధవారం ఉదయం 8 గంటలకు యథావిధిగా స్వామివారి దర్శనం, నిత్యపూజలు ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో భక్తులు ఆలయ దర్శనానికి రావాలనుకునే వారు సమయాలను గమనించి సహకరించాలని, ఆలయ నియమాలను పాటించాలని సూచించారు

# కొనాయమాకుల పంచాయితీ కార్యదర్శికి ఘన వీడ్కోలు

– బదిలీపై వెళ్తున్న జి. హేమలత సేవలను ప్రశంసించిన అధికారులు



ప్రజలకు చేరువ
గీసుగొండ మండలంలోని కొనాయమాకుల పంచాయితీ కార్యదర్శి జి. హేమలత బదిలీపై వెళ్లనున్న సందర్భంగా ఘనంగా సన్మానించారు. రెవెన్యూ, పంచాయితీరాజ్ అధికారులు, సిబ్బంది కలిసి ఆమెకు వీడ్కోలు పలికారు. తన పదవీకాలంలో గ్రామాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన హేమలతను శాలువా, పూలబొకేతో సత్కరించారు. ప్రజలతో సమన్వయం, కార్యాలయ పనితీరులో క్రమశిక్షణ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో చొరవ చూపారని అధికారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెన్న క్రిష్ణవేణి, తహసీల్దార్ ఎం.డి. రియాజుద్దిన్, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఓ చంద్రకాంత్, ఆర్ఐ పి. సాంబయ్య, సీనియర్ అసిస్టెంట్ షాజహాన్ పాల్గొన్నారు. పీస్ యూనియన్ నాయకులు శంకర్‌రావు, శ్రీధర్, రాజేంద్రప్రసాద్, వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, గ్రామ పంచాయితీ అధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు హాజరయ్యారు. హేమలతకు కరీంనగర్ జిల్లా పంచాయతీ కార్యాలయానికి తదుపరి నియామకం జరిగినట్లు అధికారులు తెలిపారు. కొత్త బాధ్యతల్లో మరింత విజయాలు సాధించాలని అందరూ ఆకాంక్షించారు.

# గీసుగొండ ఎస్సీ కాలనీలో రూ.42 లక్షల సీసీ రోడ్ల పనులకు శ్రీకారం

రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి వేగం



ప్రజలకు చేరువ
గీసుగొండ ఎస్సీ కొత్త కాలనీలో రూ.42 లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కృషితో నిధులు మంజూరవడంతో కాలనీలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. పనుల ప్రారంభ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, దౌడు ప్రవీణ్ కుమార్, గీసుగొండ కాంగ్రెస్ అధ్యక్షుడు దౌడు భరత్, మాజీ ఎంపిటిసి కోమల, వార్డు సభ్యులు దౌడు సారిక, దామోదర్, ఇనుముల అభిలాష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాలనీలో సంవత్సరాలుగా ఉన్న రహదారి సమస్యలు సీసీ రోడ్లతో పూర్తిగా పరిష్కారమవుతాయని నాయకులు తెలిపారు. వర్షాకాలంలో చిత్తడిగా మారే వీధులు ఇకపై దుమ్ము, మురికి లేకుండా మారనున్నాయని చెప్పారు. ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, మౌలిక వసతుల అభివృద్ధి మరింత వేగంగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. కాలనీ ప్రజలు అభివృద్ధి పనులకు హర్షం వ్యక్తం చేశారు.

# పంచాయతీ కార్యదర్శి అనంత్ కుమార్ ని సన్మానించిన పాలకవర్గ సభ్యులు



ప్రజలకు చేరువ
దమ్మపేట పంచాయతీ కార్యదర్శిగా బండి అనంత్ కుమార్ నియమితులు అయిన సందర్భంగా దమ్మపేట పంచాయతీ పాలక వర్గ సభ్యులు సోమవారం పంచాయతీ కార్యాలయంలో అనంత్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్యదర్శి బండి అనంత్ కుమార్ వార్డు సభ్యులతో పరిచయం చేసుకొని త్వరలో మల్లారం రైతు వేదికలో జరగనున్న వార్డు మెంబర్ల శిక్షణ తరగతుల్లో ప్రతి ఒక్క వార్డు సభ్యులు తప్పనిసరిగా పాల్గొనాలి అని తెలియజేశారు. గ్రామ అభివృద్ధిలో పంచాయతీ పాలకవర్గ సభ్యుల పాత్ర కీలకమని అని అన్నారు. ప్రతి ఒక్కరు పంచాయతీ కార్యాలయంలో జరిగే సమావేశాలకు తప్పకుండా హాజరు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, బత్తుల సాయి, దాసరోజు సరిత, పసుమర్తి కుసుమాంబ తదితరులు ఉన్నారు.

## దశదిన కర్మలో పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం



ప్రజలకు చేరువ
కొండా సత్యసాయిబాబు కుటుంబ సభ్యులను పరామర్శించి , మనోధైర్యం నింపిన సోయం వీరభద్రం అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామం లో కొండా సత్యసాయిబాబు గారి దశదిన కర్మలో పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం గారు.ఈ కార్యక్రమం లో కొండా భాస్కరరావు,సురేష్, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు వుకే బుల్లిబాబు,పాయం సూర్యం, సోయం నాగబాబు,కుంజా సూరి బాబు తధితరులు పాల్గొన్నారు

# ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలి






– డిడిఓ కె. శ్రీనివాసరెడ్డి

చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ
మండల కేంద్రం సి.ఎస్.పురం గ్రామ పంచాయతీ నందు చేపడుతున్న ఇంటి పన్ను వసూలు సేకరణ కార్యక్రమాన్ని సోమవారం మండల స్పెషల్ ఆఫీసర్, డీడీఓ కె. శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా సందర్శించి ఇంటి పన్ను వసూళ్లను పరిశీలించారు ప్రస్తుత వసూళ్ల స్థితిగతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.పంచాయతీ నందు ఇప్పటి వరకు రూ.19.4 లక్షల ఇంటి పన్ను లక్ష్యంగా ఉండగా ఇప్పటి వరకు కేవలం 44.7 శాతం మాత్రమే వసూలు చేసినట్లు ఆయన గుర్తించారు. మిగిలిన 55.3 శాతం వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. మిగిలిన ఇంటి పన్ను వసూలు చేయుటకు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి స్పెషల్ డ్రైవ్ చేపట్టి 10 రోజులలోపు 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఎక్కువ బకాయిలు ఉన్న ఇంటి యజమానులకు పన్ను చెల్లింపు విషయంలో అవగాహన కల్పించి పన్ను వసూలు చేయాలని సూచించారు. ఆన్లైన్ విధానం ద్వారా క్యూఆర్ కోడ్ సదుపాయం ఉపయోగించి పన్ను చెల్లించేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. డిజిటల్ చెల్లింపుల ద్వారా పారదర్శకత పెరుగుతుందని, వసూళ్లు సులభతరం అవుతాయని తెలిపారు. ఇప్పటి వరకు స్వర్ణ పంచాయతీ సి ఎస్ పురం నకు 21,000 రూపాయలు జమ చేయటం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, పిడిఓ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మండల టిడిపి నాయకులతో ఎమ్మెల్యే ఉగ్ర సమీక్ష





చంద్రశేఖరపురం , ప్రజలకు చేరువ
ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రతి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కనిగిరి శాసనసభ్యులు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్ లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు సోమవారం సి ఎస్ పురం మండల టిడిపి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మండల పరిధిలోని పార్టీ పరిస్థితులు గ్రామాల వారీగా ఉన్న సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న




సమస్యలను మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల అభివృద్ధి పనులపై కూడా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ నాయకులు ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.గ్రామాల అభివృద్ధి పనులపై అర్జీ రూపంలో నివేదికలు ఇవ్వాలని నాయకులకు ఆదేశించారు. పలువురు నాయకులు తమ గ్రామాల సమస్యలపై అర్జీలు అందజేశారు. ఈ సమీక్ష సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, తోడేటి గోపి, అమడసాని బాలకేశవరెడ్డి, మండల తెలుగు యువత నాయకులు మన్నేపల్లి కార్తీక్ నాయుడు , మండల క్లస్టర్ ఇంచార్జి కోనంగి వెంకటకొండయ్య , టిడిపి సీనియర్ నాయకులు, గ్రామపంచాయతీ లలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు

# బహిరంగవేలంపాట లో నారాయణస్వామి ఆదాయం రూ.31.84 లక్షలు

చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ
జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థాన ఆవరణలో వివిధ షాపులు, హక్కుల నిర్వహణకు సంబంధించి సోమవారం నిర్వహించిన బహిరంగ వేలం పాటల ద్వారా మొత్తం రూ. 31,84,700/- లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు డివిజన్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ జి.ఎ. సత్యనారాయణ, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ సమక్షంలో ఆలయ ఆవరణలో బహిరంగ వేలం పాటలు నిర్వహించామని తెలిపారు వేలంపాటలకు కాలపరిమితి 1 ఏప్రిల్ 2026 నుండి 31 మార్చి 2027 వరకు అనగా రాబోయే ఆర్థిక సంవత్సరమునకు మాత్రమే వర్తిస్తుందని అన్నారు తలనీలలు ప్రోగు చేసుకొనే హక్కును చీమకుర్తికి చెందిన కత్తుల యాదగిరి రూ.18,11,700/- లు, వాహనాల టోల్ గేటు రుసుం వసూలు హక్కును అయ్యవారిపల్లికి చెందిన అనాటి వీర శివాజీ రూ. 5,71,000/- లు, కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకొనే హక్కును కోవిలంపాడుకు చెందిన కోలా గురుబాబు రూ. 4,22,000/- లు, కూల్ డ్రింక్స్ విక్రయ హక్కును మల్లెబోయిన సుధాకర్ రూ.2,00,000



/- లు క్యాంటీన్ మిఠాయిల విక్రయ హక్కును మాలకొండకు చెందిన వంకదారి గోపి 1 లక్ష 80 వేల రూపాయలకు బహిరంగ వేలంపాటలో దక్కించుకున్నట్లు తెలిపారు మిగిలిన హక్కులపై వేలం పాటలను వాయిదా వేసినట్లు తెలిపారు బహిరంగ వేలంపాటలు శాంతియుతంగా సాగేందుకు సహకరించిన పోలీస్ శాఖకు మరియు గ్రామస్తులకు వేలం లో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర నాయక్, గ్రామస్తులు ఆలయ సిబ్బంది , పాటదారులు తదితరులు పాల్గొన్నారు

## వారి బాగోతం బయటపెడుతున్నాననే.. నాపై 'డీప్ ఫేక్' వీడియో కుట్రలు

ఐదేళ్లలో తిరుమల తిరుపతి దేవస్థానంలో (తితిదే) జరిగిన అవినీతి, అక్రమాలను ఒక్కొక్కటిగా బయటపెడుతున్నాననే అక్కసుతోనే తనపై సోషల్ మీడియాలో నీచమైన మార్ఫింగ్ వీడియోలతో దుష్ప్రచారం చేస్తున్నారని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. తిరుపతిలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సోషల్‌మీడియాలో నాపై వైరలవుతున్న వీడియో పూర్తిగా మార్ఫింగ్ చేసింది. అది 'డీప్ ఫేక్' వీడియో అని గూగుల్ కూడా నిర్ధారించింది. అందులో ఉన్న కుటుంబంతో మాకు 30 ఏళ్లుగా పరిచయం ఉంది. మా ఇంటికి వాళ్లు వస్తారు. వాళ్ల ఇంటికి మేం వెళతాం. 20–25 ఏళ్ల క్రితం నాటి ఫొటోలు తీసుకొచ్చి, వాటికి మ్యూజిక్ యాడ్ చేసి వల్గర్‌గా చిత్రీకరించే ప్రయత్నం చేశారు.